పెట్టిందా పనిమనిషి.

"మరి కొడుక్కి ఫోన్ చేశారా?"

"ఉన్నఫళంగా రమ్మంటే ఏడ కుదు ద్ది. సేయా ల్సిన పన్లేవో సెయ్యుండి. ఖర్సులకు పైసల్ ంపిత్తానన్నాడట."

రాములమ్మ చెబుతున్నది విని, స్టన్నం పోయిందా సుమలత.

"కన్నతల్లి చనిపోతే కన్నకొడుకు రాన డా? కనీసం కడచూపుకైనా రావాలన్పించలేదా? ఇదేం గుబంధం? తల్లి దహనసంస్కారాలు పూర్తిచేయడం కుగ్గా అతని బాధ్యత కాదా?"

సుమ మనసంతా నైరాశ్యంతో నిండిపో యింది.

సుమకి చప్పున భర్త మాటలు గుర్తు వచ్చాయా సమయంలో.

"కొడుకు మీద అంత అనుబంధం ంచుకుంటు న్నావ్. రేపు వాడు పెరిగి, పెద్దవాడై ఉ గం రీత్యానో మరో కారణం చేతనో నీకు దూరంగా ండిపోతాడు. అప్పుడు కూడా వాడు నిన్ను అంటిపెట్టుక ే ఉండాలని కోరుకుంటావా? పిచ్చి సుమా! పిల్లల ంద తల్లిదండ్రులు వాత్స ్యం పెంచుకోవడం తప్పేమీ కాదు. కానీ వాళ్ళ నుండి తిరిగి అదే రీతిలో ప్రేమాభిమానాల్ని, ఆదరణని ఆశించడ ం మాత్రం ఈరోజుల్లో స్వార్థమే అవుతుంది. ఎందుకంటే అవి దక్కనినాడు నీకు నిరాశే మిగులుతుంది.

పరిస్థితు ప్రభావం వల్ల రేపు నీ కొడుకు నీ మాటకి విలువనీయ క పోవచ్చు. ఎదురు మాట్లాడొచ్చు. అప్పుడు త ట్టుకోగలవా? అందుకే సుమా! ఇప్పటి నుండైనా బా ుకి దూరంగా ఉండేలా అలవాటుచేసుకో. లేకపోతే ము న్ముందు నీ గుండె భరించలేదు. నీ మనసేంటో నాకు ాగా తెలుసు."

భర్త మ టలు మనసు పొరల్లో ప్రతిధ్వనిస్తుంటే సుమ అంత ంగాన్ని శూన్యం ఆవరించింది.

యజమ నురాలి వాలకం చూసి ఆశ్చర్యపోయింది రాములమ్మ.

"అదేంట మ్మా! ముసల్దాని గురించి సెబితే నువ్వలా కొయ్యబారిపో యావు" అనడిగిందామె.

సుమ ఆ లోచన్ల నుండి తేరుకుందా మాటకి.

"ఏం లేదు రాములమ్మా! అంత కష్టపడి గుండెల్లో పెట్టుకుని పెంచిన కన్నకొడుకు కనీసం చచ్చి శవమైనా చూడ్డానికి రాలేదంటే ఆ ముల్దెంత దురదృష్టవంతురాలో చూడు. అన్నీవుండి చివరికి దిక్కులేని దానిలా పడి వుంది.." అంది నిర్లిప్తంగా.

రాములమ్మ దీర్ఘంగా ఒక నిట్టూర్పు విడిచింది.

"కడుపు తీపి అందరిదీ ఒకటే అయినా ఎవరి కడుపుకోత ఎట్టాగుంటుందో ఎవరికెరుకమ్మా?" అంది లోపలికి వెళుతూ.

మళ్ళీ ఆలోచన్లు చుట్టుముట్టాయి సుమని.

భర్త మాటలు గుర్తుకు రాసాగాయి మళ్ళీ.

"పిల్లల్ని తీర్చిదిద్ది, ప్రయోజకుల్ని చేయడం వరకే తల్లిదండ్రులుగా మనవంతు బాధ్యత. అందుకే సుమా..మన బాధ్యతల్ని మనం నిర్వర్తించాలి. ఆ తర్వాత వాళ్ళ జీవితం వాళ్ళిష్టం. ఇది జీవిత సత్యం."

"నిజమే! తల్లిగా నా బాధ్యతని విస్మరించకూడదు. అబ్బాయిని పంపేందుకు ఒప్పుకోవాలి". అనుకొని తన నిర్ణయం చెప్పడానికి భర్త కోసం ఎదురు చూడసాగింది సుమలత.

**- వేణుగోపాల్ (జగిత్యాల)**

# గంతకుతగ్గ బొ ంత

"ఒసేయ్! మల్లీ, బేగి రాయే మీమామ నీకు చీరట్టుకొచ్చాడు" తల్లిమాట వెవిలో పడగానే ఒక్క పరుగున గుడిశెలోకి వ చ్చిన మల్లి మేనమామ చేతిలో చీర చు ి నీరసపడిపోయింది.

అది...ఆ చీర పసుపు పచ్చరంగులో రీ బార్డరుతో బాగానే వుంది. కానీ కొత్తచీర కా ు. నడి పాతచీర. నిరాసక్తంగా బయటికొచ్చేసి ంది మల్లి. అందుకు కారణం లేకపోలేదు. ల్లి తండ్రి ఆమె చిన్నతనంలోనే పోయాడు. ల్లి రంగమ్మ నాలుగిళ్ళలో పనిచేస్తూ సంసా ం లాక్కొస్తూంది. మల్లి తర్వాత యింకా యి ్గా డపిల్లలున్నారు. ఈ ముగ్గురికీ తను పని సే యిళ్ళల్లో పిల్లల పాతబట్టలు తెచ్చి, వాటి నే కాలక్షేపం చేయటం అలవాటు చేసి ి. చెల్లెళ్ళ సంగతేమో కానీ మల్లికి మాత్రం కసారన్నా కొత్తబట్టలు కట్టుకోవాలని ఆశ! ి కి కారణం వుంది.

మల్లి ఎలిమెంటరీ స్కూల్లో ఐదవ రగతి చదివే రోజుల్లో తోటి పిల్లలు ఆమెను ఆటప ించేవారు. ఏ ఆగస్టు పదిహేనుకో, జనవరి ఇరవై అ ుకో స్కూల్లో జెండా వందనం ఉందని చెప్తే, రంగ మ్మ రోజువారీ స్కూలుకు వేసుకువెళ్లే బట్టలు కాకుండ పెట్టెలో దాచి వుంచిన పరికిణీ, జాకెట్టు తీసి ఇచ్చేది. అ వేసుకుని వెళ్తే క్లాసులో పిల్లలు తలా ఒకరకంగా ఎగతాళి ేసేవారు.

"ఏమిటే మల్లీ! కొత్తబట్టలు వేసుకో ం" అని ఒకరంటే

"ఇవి రో జూ వేసుకునేవి కావు! కొత్తవే కానీ సరికొత్తవిలా లేవు. ముందుగా గుడికికానీ సినిమాకిగానీ కట్టుకున్నావేంటే మ ్లి" అని ఒకరు అనేవారు.

"అసల ు ఎప్పుడు స్కూలుకి కొత్తబట్టలు వేసుకొ



చ్చినా అవి పాతవాటిలాగా కొంచెం నలిగినట్లుంటాయేంటే" అ ి ఒకరంటే,

"అది కా దే! వాళ్ళ అమ్మ మార్కెట్‌లో సెకండ్ హ్యాండ్ బట్టలషాపుల ో కొంటుందేమో". అని క్లాసులో అందరికన్నా పెద్దదయిన గంగ అనేది. అంతా గొల్లున నవ్వేవారు. ఇలా రెండు మూడుసార్లు జరిగేసరికి సిగ్గుపడి స్కూలు మానేసింది మల్లి.

ఆమె పెద్దమనిషి పుష్పవతి... 

ఆమె వ్యక్తురాలయిన సందర్భంలో కూడా ఆ కోరిక తీరనే లేదు. అప్పుడే అనుకుందామె పెళ్ళినాటికి అమ్మ కొనలేకపోయినా అత్తవారు కొత్తచీరలు తేకపోలేరులే అని. ఇప్పుడు ఇంకో పదిరోజుల్లో మల్లికి పెళ్ళి. మేనమామ తెచ్చిన పాతచీర చూస్తూ అనుకుంది త్వరలో తను కొత్తచీరలు కట్టుకోవచ్చా అని. ఆ ఆలోచనే ఆమెకు ఎక్కడలేని ఉద్వేగాన్ని కలిగించింది. తనకు పెళ్ళి అన్నప్పట్నుంచీ కూడా పెళ్ళి కొడుకు తాపీమేస్త్రీ అనే మాట తప్ప ఇంకేం పట్టించుకోలేదు పెళ్ళివారి గురించి. ఎంతసేపూ ధ్యాసంతా కొత్తచీరలు మీదే నాయె. తల్లి మాత్రం పదే పదే 'ఏదో లెమ్మా గంతకు తగ్గబొంత' అంటూనే వుంది. ఆ మాటన్నా సరిగ్గా వినివుంటే ఇప్పుడింత నిరాశకు గురయ్యేది కాదు.

ఆరోజు ఉదయమే కాబోయే ఆడబడుచు సీత వచ్చింది. ఓ బాస్కెట్ నిండా చీరలు తీసుకుని. "ఇదిగో అత్తమ్మా! మా వదినకు ఏ చీరలు నచ్చుతాయో చూసి రెండు చీరలెంచుకోమంది మాయమ్మ. మళ్ళీ మిగిలిన చీరలు మార్కెట్ కంపెయ్యాలంట" సీత మాట వింటూనే గంపెడాశతో వచ్చింది మల్లి. చాపపరచింది రంగమ్మ. సీత నిదానంగా ఒక్కో చీరా తీస్తుంటే ప్రమాన్పడిపోయింది మల్లి. అది..అవన్నీ పాత చీరలే! చీరలు బైటపడ్తూనే గలగల మాట్లాడేస్తూంది సీత. "నిన్న మా అయ్యకి యాపారం బాగా జరిగిందట. అటువెళ్ళిన స్టీలు సామానంతా అయిపోయిందట. వచ్చినయన్నీ పట్టుచీరలూ జరీ చీరలూనూ. వదినకి కావలసిన చీరలు ప్రక్కనపెట్టి తక్కినవి మార్కెట్లోకి పంపుద్దంట." ఇక ఆపైన ఏమీ వినలేదు మల్లి. తల్లి అస్తమానూ అనే 'గంతకుతగ్గబొంత'కి యిప్పుడే అర్థం తెలిసిందామెకి.

**-సాధనాల నాగవర్ధని (నూజివీడు)**